ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam
సంపుటి : 18 సంచిక : 288 శనివారం, జూన్ 18, 2025 వెల: 1 రూ/

# సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ

- స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న మంత్రి సీతక్క వెల్లడి
- త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం




**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం

వార్త 2లో

## బ్లాక్ బాక్స్ దొరికింది

- డేటాను విశ్లేషిస్తే ప్రమాద కారణాలు తెలిసే అవకాశం

వార్త 2లో





# నేనున్నానని.. ధైర్యంగా ఉండాలని..

## విమాన ప్రమాద బాధితులకు మోడీ పరామర్శ





**అహ్మదాబాద్ :**
గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద స్థలంలో ప్రధాని మోడీ పర్యటించారు. 265 మంది ప్రాణాలు బలితీసుకున్న ఎయిర్ ఇండియా.. విమానం కూలిపోయిన ప్రాంతాన్ని మోడీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను.. కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం.. అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ లో.. ముఖ్య అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**యువ తెలంగాణ, అహ్మదాబాద్ :**
విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ.. ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మోడీ పరామర్శించారు. ఇతర మృతుల కుటుంబాలను కూడా పరామర్శించి.. వారి కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడి చికిత్స పొందుతున్న వారిని ప్రధాని పరామర్శించారు. విమాన

వార్త 2లో

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన కేటీఆర్



హైదరాబాద్, (ప్రజాస్వరం) : సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. పల్లా రాజేశ్వర్ తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స అనంతరం బాగానే కోలుకుంటున్నట్లు పల్లా రాజేశ్వర్ తెలిపారు. పల్లా రాజేశ్వర్ వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటీర్ ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు

## మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

వార్త 2లో



## కొమ్మినేని శ్రీనివాసరావుకు బిగ్ రిలీఫ్

- సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ / అమరావతి** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. కొమ్మినేనిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం

వార్త 2లో

# సోమవారం పొద్దున్నే రండి

- కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు
- ఈ నెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- గత నెలలో అమెరికా పర్యటన కారణంగా విచారణకు హాజరుకాని కేటీఆర్
- రూ.55 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు
- కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి
- జనవరి తర్వాత కేటీఆర్‌ను రెండోసారి ప్రశ్నించనున్న ఏసీబీ

వార్త 2లో




# పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం సీఆర్పీఎఫ్

- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు సేవలను మరువలేం: - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఉగ్రవాద మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం - అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. - జంషెడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్

**హైదరాబాద్** జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి బిఎస్ఎఫ్, హెలికాప్టర్ ఎం ఐ 17, లో

వార్త 2లో




# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, (ప్రజాస్వరం) :** వచ్చే మూడేళ్ళలో అధికారంలోకి వచ్చేది మళ్ళి మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, యువతను అన్ని వర్గాల

వార్త 2లో

## కేటీఆర్‌కు నోటీసులు..

- తీవ్రంగా స్పందించిన కవిత
- ఇది రాజకీయ కక్ష సాధింపేనని ఆరోపణ



**హైదరాబాద్** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆమె ఆరోపించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. "రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు

వార్త 2లో

# అమెరికాలో తప్పిన ఘోర విమాన ప్రమాదం

**- ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపు తప్పిన విమానం**

**న్యూ డిల్లీ** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్ లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది.జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఇరాన్‌పై ముందస్తు దాడులు..

**- విమానం వెనక్కి తిరిగి వచ్చిన ఎయిర్ ఇండియా**

**ముంబై** ముంబై నుంచి లండన్ బయల్దేరిన ఓ ఎయిర్ ఇండియా విమానం వెనక్కి తిరిగొచ్చింది. ఫ్లైట్‌రాడార్24 ప్రకారం.. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం ఇవాళ తెల్లవారుజామున 5:39 గంటల సమయంలో ముంబై నుంచి లండన్‌కు బయల్దేరింది. దాదాపు మూడు గంటలు ప్రయాణించిన తర్వాత ముంబైకి తిరిగి వచ్చింది.దీనిపై ఎయిర్ ఇండియా స్పందించింది. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తన గగనతలాన్ని మూసి వేసిన విషయం తెలిసిందే. దీంతో విమానం వెనక్కి తిరిగి వచ్చినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పలు విమానాలను దారి మళ్లించినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ వైమానిక దళం ఇరాన్‌పై ముందస్తు దాడులకు దిగింది. అణు కర్మాగారాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా దాడి చేశామని ఇజ్రాయెల్ వెల్లడించింది. టెహ్రాన్ ప్రతిదాడులు చేసే అవకాశం ఉండటంతో దేశంలో అత్యవసర పరిస్థితులను ప్రకటించింది. తాజా దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు

# పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధమేఘాలు

**- ఇరాన్‌పై ముందస్తు దాడులకు దిగిన ఇజ్రాయెల్ వైమానిక దళం**

**- అణు కర్మాగారాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్‌పై బాంబుల వర్షం**

**న్యూ డిల్లీ** పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ వైమానిక దళం ఇరాన్‌పై ముందస్తు దాడులకు దిగింది. అణు కర్మాగారాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. శుక్రవారం ఉదయం దేశ రాజధానిలో పేలుళ్ల శబ్దం వినిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని ఇరాన్ అధికార మీడియా వెల్లడించింది. దీనికి ప్రతిగా టెహ్రాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. డ్రోన్లతో విరుచుకుపడుతోంది. ఈ దాడులను ఇజ్రాయెల్ సమర్థవంతంగా తిప్పికొడుతోంది.ఇక ఇజ్రాయెల్ దాడులతో అప్రమత్తమైన ఇరాన్ తన గగనతలాన్ని మూసి వేసిన విషయం తెలిసిందే. దీంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ, ముంబై నుంచి లండన్, న్యూయార్క్‌కు వెళ్లే అనేక విమానాలు ప్రభావితమయ్యాయి. పలు విమానాలను దారిమళ్లించగా.. మరికొన్ని వెనక్కి తిరిగివస్తున్నాయి. దాదాపు 16 ఎయిర్ ఇండియా విమానాలను దారి మళ్లించినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది.

# ఈ నెల 18 నుంచి సీపీగెట్ రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. మధ్యాహ్నం 3: 30 గంటలకు ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ తదితరులు ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం వంటి కోర్సుల్లోని సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకే అప్పగించారు. ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి సీపీగెట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు

**మూడు విడతల్లో..** పీజీ కోర్సుల్లోని సీట్లను ఈ సారి మూడు విడతల్లో భర్తీచేస్తారు. మొదటి విడత రిజిస్ట్రేషన్లు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు సీపీగెట్‌కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ బ్రోచర్‌ను సైతం అధికారులు విడుదల చేస్తారు. ఇది వరకు వికలాంగులకు 30 సీట్లకు ఒక సీటును కేటాయించే వారు. కానిప్పుడు ఐదు శాతం రిజర్వేషన్‌ను వర్తింపజేయనున్నారు. ఉమ్మడి కోటా ప్రవేశాల గడువు ముగియడంతో 15 శాతం ఏపీ కోటా సీట్లకు కోతపడనుంది. ఇక నుంచి ఏపీ విద్యార్థులు నాన్‌లోకల్ కోటాలోనే సీట్లకు పోటీపడొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా 8 వర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ కలుపుకుంటే మొత్తంగా 50 వేలకు పైగా సీట్లున్నాయి. వీటిలో ఏటా 22 నుంచి 23 వేలు మాత్రమే నిండుతున్నాయి. దాదాపు 27 వేల సీట్లున్నా విద్యార్థులుఎవరు చేరడంలేదు. దీంతో ఆయా సీట్లన్నీ ఖాళీగా ఉంటున్నాయి.తెలంగాణ విద్యావ్యవస్థ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అవస్థలు ఎదుర్కొంటున్నదని చెప్పారు.

# మల్లాపూర్‌కు హైదరాబాద్ బస్సు నడిపించాల్సిందిగా మంత్రి ని కోరిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల :** కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు బస్సు నడిపించాల్సిందిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు.

మండల కేంద్రమైన మల్లాపూర్ నుండి గొర్రెపల్లి, రేగుంట, సాతారం, ధర్మారం, ఐలాపూర్, కోరుట్ల మీదుగా హైదరాబాద్ వరకు బస్సు నడిపించడం వల్ల ఈ ప్రాంతంలో నుండి హైదరాబాద్ లో చదువుకుంటున్న విద్యార్థులు ఉద్యోగులు ఇతరత్ర అవసరాల కోసం రాజధాని వెళ్లే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు.. దీనికి మంత్రి ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

# బ్లాక్ బాక్స్ దొరికింది

**- డేటాను విశ్లేషిస్తే ప్రమాద కారణాలు తెలిసే అవకాశం**

**అహ్మదాబాద్** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఇప్పుడా విమానం బ్లాక్ బాక్స్ లభ్యమైంది. దాంతో, ఈ విమాన ప్రమాదానికి గల కారణాలు ఏంటన్నది తెలిసే అవకాశం ఉంది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, అద్భుతరీతిలో ఒక ప్రయాణికుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇద్దరు పోలీసు అధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ప్రమాదానికి ముందు పైలట్లు "మేడే" కాల్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే విమానం కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు ప్రమాదానికి గల కారణాలు ఏమిటనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఘటనా స్థలంలో లభ్యమైన బ్లాక్ బాక్స్ ద్వారా ప్రమాదానికి ముందు విమానంలో ఏం జరిగిందనే విషయాలు, పైలట్ల చివరి మాటలు, సాంకేతిక లోపాలు వంటి కీలక సమాచారం తెలిసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణ తర్వాతే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం సీఆర్పీఎఫ్

జంషేడ్ పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్-2 మరియు 24 టైప్-3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్‌మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు.సిఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. ఈ గృహ నిర్మాణాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగానే జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్-2, 24 టైప్-3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్‌మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడంతోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్ని గర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

ప్రజలను మోసం చేశాడన్నారు. ప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో అర్థం అయ్యిందని వాళ్లే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్దిపేట లో శుక్రవారం జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మీరు నేను ఒక కుటుంబం మీరంతా నా ఆత్మీయ తమ్ముళ్లని గులాబీ జెండా కోసం మి పటిమ పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటా అని అన్నారు. సిద్ధిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుందని రజతోత్సవానికి ప్రత్యేకంగా నిలువడానికి సిద్ధిపేట నుండి వరంగల్ వరకు పాదయాత్రగా వచ్చిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలు అని అన్నారు. ఇంత సుదీర్ఘ పాదయాత్రను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విజయవంతం చేసిన మీకు ఎం చేసిన తక్కువే అని అన్నారు.

యువత వ్యసనాలకు బానిస అవ్వొద్దని తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరు లైఫ్ లో సెటిల్ అయ్యి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అకాక్షించారు. ప్రతి మనిషి జీవితానికి దశ దిశను నిర్ధారించే వయస్సు 25-50 ఏళ్ల మధ్య కాలం. ఈ సమయంలో ఎంత సమయం కష్టపడ్డావ్ అనేది బేరీజు వేసుకొని ప్రతి నిమిషం కష్టపడాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్ తో యువత జీవితాలు నాశనం చేసుకుంటుందని యువత ఈ బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలన్నారు. పని చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదు.. ఎదో ఒక పని చేసి ముందు స్థిరపడాలన్నారు. సమయం చాలా విలువైనది. ఏ వయస్సులో చెయ్యాల్సింది ఆ వయసులోనే చెయ్యాలని పోయిన సమయం తిరిగి రాదన్నారు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. మీలో ప్రతి ఒక్కరు ఒక్కో నాయకుడు కావాలని అందుకు నా వంతుగా ఎం చెయ్యాలో అది చేస్తానని అన్నారు. మద్యం, డ్రగ్స్ వ్యసనాలకు తావివ్వొద్దని నా టీం లో అటువంటి వ్యసనపరులకు స్థానం లేదన్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు..

కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. "మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. మరోవైపు, ప్రజా గాయకుడు గద్దర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ప్రతి సందర్భంలోనూ గద్దర్ పేరును ప్రస్తావించే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆయన పేరు మీద ఇస్తున్న సినిమా అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా గాయకుడు గద్దర్ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతి సందర్భంలో గద్దర్ పేరును జపం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం, వారి పేరు మీద ఇస్తున్నటువంటి సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో లేకపోవడం బాధాకరం" అని కవిత పేర్కొన్నారు. కనీసం అవార్డుల పంపిణీ కార్యక్రమంలోనైనా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయనను గౌరవించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు బిగ్ రిలీఫ్

తెలిపింది. వాక్ స్వాతంత్రన్ని రక్షించాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వ్యాఖ్యానించింది. డిబేట్‌లో కొమ్మినేని నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా అని ప్రశ్నించింది అలాగైతే కేసుల విచారణ సందర్భంగా తాము కూడా నవ్వుతుంటామని విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేని శ్రీనివాసరావుకు సంబంధం లేదని అభిప్రాయపడింది. డిబేట్లను గౌరవప్రదంగా నిర్వహించాలని భవిష్యత్‌లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేశారని మూడేళ్లలోపు శిక్షపడే నేరాలకు పోలీసులు ముందుగా 41 కింద నోటీసు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని కొమ్మినేని తరఫు లాయర్ కోర్టుకు విన్నవించారు. నోటీసు ఇవ్వకుండానే అక్రమంగా అరెస్టు చేశారని. సుప్రీంకోర్టు తీర్పును పోలీసులు పాటించలేదన్నారు. డిబేట్‌లో గెస్ట్ (విశ్లేషకులు) చేసిన వ్యాఖ్యలకు యాంకర్ ఎలా బాధ్యత వహిస్తారని అలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయొద్దని గెస్ట్‌ను కొమ్మినేని నియంత్రించారని ఆయన ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదన్నారు. శ్రీనివాసరావును తెలంగాణలో అరెస్టు చేసి 331 కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్‌లో రిమాండ్ చేశారన్నారు.

కొమ్మినేనిని ట్రాన్సిట్ రిమాండ్ తీసుకోలేదని ఆయన సీనియర్ జర్నలిస్టు, ఎలాంటి నేర చరిత్ర లేదని లాయర్ కోర్టుకు తెలిపారు. శ్రీనివాసరావు 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ దర్యాప్తును తప్పించుకునే ప్రయత్నం చేయలేదన్నారు. స్థానిక కోర్టులో కొమ్మినేని తరఫున లాయర్‌ను అనుమతించలేదని సహజ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19, 21 ,22(1)ను ఉల్లంఘించారని ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్నారని అక్రమ అరెస్టుతో ఆయన జీవించే హక్కుకు భంగం కలిగిందన్నారు. ఈ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కొమ్మినేని విడుదలకు అనుమతించింది.అమరావతి మహిళల్ని కించపరిచేలా ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో వ్యాఖ్యలు చేశారంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుతో పాటుగా విశ్లేషకుడు కృష్ణంరాజులపై కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ నెల 9న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుంచి గుంటూరుకు తరలించి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అయితే కొమ్మినేని తరఫున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా ఆయన్ను ధర్మాసనం విడుదల చేయాలని ఆదేశించింది.

# సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ

ఆమె మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల నేతలకు పరోక్షంగా సూచించినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు వంటి కీలక మంత్రులు పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే, లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల ప్రస్తావన పెరుగుతుండటంతో, ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వెలువడనుందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటోంది. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కూడా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశిస్తోంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకొని, గ్రామ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు. అయితే ఈ ఎన్నికల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకం. ఇటీవల పంచాయతీ కార్యదర్శులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సామూహిక సెలవులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, వారి నిరసన ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ సవాళ్లను అధిగమించి సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టును నిర్దేశిస్తాయి.

# సోమవారం పొద్దున్నే రండి

హైదరాబాద్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై విచారణలో భాగంగా, సోమవారం (జూన్ 16, 2025) ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ అంతర్జాతీయ ఈవెంట్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకమైన అవినీతి ఆరోపణల దర్యాప్తు అంశంగా మారింది. ఈ నోటీసుతో ఫార్ములా ఈ రేసు చుట్టూ అలుముకున్న వివాదాలు మరోసారి తెరపైకి వచ్చాయి, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఫార్ములా ఈ రేసు అనేది పూర్తిగా ఎలక్ట్రిక్ కార్లతో నిర్వహించే ఒక అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్ ఈవెంట్. హైదరాబాద్‌లో ఈ రేసు నిర్వహించడం ద్వారా నగరం అంతర్జాతీయ పటంలో ఒక ప్రముఖ కేంద్రంగా గుర్తింపు పొందుతుందని, పర్యాటకాభివృద్ధి జరుగుతుందని గత ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన అతిపెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో ఇది ఒకటి. 2023 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ తీరాన ఉన్న లుంబిని పార్క్ చుట్టూ తాత్కాలిక ట్రాక్‌ను ఏర్పాటు చేసి ఈ రేసును అట్టహాసంగా నిర్వహించారు.అయితే ఈ రేసు నిర్వహణపై ప్రారంభం నుంచీ అనేక ఆర్థిక అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తాయి. భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయడం, నిధుల కేటాయింపులో పారదర్శకత లేకపోవడం, రేసు నిర్వహణకు సంబంధించిన టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని పలు రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు విమర్శించాయి. ముఖ్యంగా రేసు ట్రాక్ నిర్మాణానికి, నిర్వహణకు భారీగా ఖర్చు చేసినట్లు, ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలలో అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. హుస్సేన్‌సాగర్ పర్యావరణానికి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ రేసు వల్ల కలిగిన అసౌకర్యంపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై లోతైన దర్యాప్తునకు ఆదేశించింది. ఇందులో భాగంగానే, ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ విచారణ చేపట్టింది. అప్పటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా, ఈ రేసు నిర్వహణలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారు. ఈవెంట్ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, నిధుల విడుదల, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు వంటి అంశాలపై ఆయనకు పూర్తి అవగాహన ఉందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్, ఏ2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ గతంలోనే విడివిడిగా విచారించింది. అప్పుడే వారికి మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. అయితే మూడు నెలలకు పైగా గడుస్తున్నా, ఎలాంటి తదుపరి విచారణ జరగలేదు. ముగ్గురినీ ఒకేసారి విచారిస్తారని ప్రచారం జరిగినా, ఈ అంశంపై అసలు స్పష్టతే లేకుండాపోయింది.ఈ క్రమంలోనే నెలలు గడుస్తున్నా, విచారణలో మాత్రం పురోగతి కనిపించడం లేదంటూ ఇటీవల పలు మీడియా పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో ఏసీబీ అధికారులు అప్రమత్తమై, దర్యాప్తును వేగవంతం చేసే దిశగా కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ రెండవ నోటీసు తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో మరింత అలజడిని సృష్టించింది. ఈ విచారణ ఫలితాలు రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని అంచనా వేస్తున్నారు. కేటీఆర్ ఈ నోటీసులపై ఎలా స్పందిస్తారు.? సోమవారం విచారణకు హాజరవుతారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

న్యూఢిల్లీ మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన అణు, సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ దాడులు నిర్వహించిన అనంతరం ఈ సంభాషణ జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్య లక్ష్యాలను, ఇరాన్ అణు కార్యక్రమం నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నెతన్యాహు వివరించారు. నెతన్యాహు తనకు ఫోన్ చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం 'ఆపరేషన్ రైజింగ్ లయన్'తో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్‌లోని కీలక అణు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ హుస్సేన్ సలామీతో సహా పలువురు సీనియర్ కమాండర్లు మరణించినట్లు సమాచారం. నాటాంజ్ అణు ఇంధన శుద్ధి కర్మాగారంతో పాటు పలు అణు సంబంధిత కేంద్రాలు ధ్వంసమయ్యాయని తెలుస్తోంది.ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ సుమారు 100 డ్రోన్లను ఇజ్రాయెల్ భూభాగం వైపు ప్రయోగించింది. అయితే వీటిలో చాలా వరకు డ్రోన్లను తమ రక్షణ దళాలు అడ్డుకుని కూల్చివేశాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.దాడులు ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు పలువురు ప్రపంచ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇప్పటికే జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ అధ్యక్షుడితో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌లతో కూడా త్వరలో మాట్లాడనున్నారు. "ఇరాన్ నుంచి ఎదురవుతున్న వినాశకర ముప్పు నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ అవసరాలను ఈ నాయకులు అర్థం చేసుకున్నారు" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వారితో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తామని నెతన్యాహు తెలిపినట్లు ఆ ప్రకటన వివరించింది.ఈ ఘర్షణల దౌత్యపరమైన పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ ఇరాన్ అధికారికంగా అమెరికాతో అణు చర్చల నుంచి వైదొలగింది. మరోవైపు ఐక్యరాజ్యసమితి, చైనా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రపంచ శక్తులు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల్లో వాషింగ్టన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని చెబుతూనే ఇజ్రాయెల్ చర్యను ప్రశంసించారు. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే తదుపరి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన టెహరాన్‌ను హెచ్చరించారు.

# నేనున్నానని.. ధైర్యంగా ఉండాలని..

ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక ప్రయాణికుడు మహేష్ విశ్వాస్ కుమార్ ను ప్రధాని మోదీ పరామర్శించి, అతడి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.

**మోదీ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష:**

అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఉన్నత అధికారులతో ప్రధాని మోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని.. బోయింగ్ విమాన ప్రమాదంపై ఆరాతీశారు. ఫ్లైట్ టేకాఫ్, పైలట్ ఎమర్జెన్సీ కాల్, ప్యాసింజర్స్ అలర్ట్ తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధాన కారణమేంటో త్వరగా తేల్చాలన్నారు

## మోడీ చేపడుతున్న దేశాభివృద్ధిని
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్**



**గజ్వేల్ (ప్రజాస్వరం) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ , మెదక్ పార్లమెంటు సభ్యులుమాధవనేని రఘునందన్ రావు , బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ గార్ల అదేశాల మేరకు బీజేపీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ నూతన శక్తి కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రముఖ్ (ఇన్చార్జ్) లను మరియు ప్రభారి లను నియమించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ టౌన్ మరియు అర్ అండ్ అర్ కాలనీతో కలుపుకొని 44 పోలింగ్ బూత్ లను ఎనిమిది నూతన శక్తి కేంద్రాలుగా ఏర్పాటుచేసి వాటికి ప్రముఖ్ (ఇన్చార్జ్) లుగా నియామకం చేయడం జరిగింది ప్రముఖ్ (ఇన్చార్జ్) లుగా పూర నరసింహా గౌడ్, గొల్లపల్లి కుమార్, మఠం ప్రమంత నాథ్, గొట్టిపాముల అశోక్, మానుక ప్రవీణ్ గౌడ్, దుద్దెడ గణేష్, నాగులపల్లి పవన్ కుమార్, కదుల్ల దేవేందర్ గార్లను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ వారికి ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వ విజయలపైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ శక్తి కేంద్రం మరియు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని అయన పిలుపునిచ్చారు.

# విద్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది

**- బోధన విద్యార్థులను ఆకట్టుకునేలా ఉండాలి..**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**





**మెదక్ జూన్ 13 (ప్రజా స్వరం)** ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్ని సౌకర్యాలతో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ హవేలీ ఘన్పూర్ మండలం కూచన పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం పంపిణీ, ప్రాథమిక పాఠశాల సౌకర్యాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల నమోదు శాతం పెరగాలని ఈ గ్రామాల్లో ఉన్న పిల్లలకు ఈ పాఠశాలలోనే అడ్మిషన్ పొందేలా చర్యలు చేపట్టాలన్నారు విద్యార్థుల హాజరు శాతం నమోదులో తల్లిదండ్రుల సహకారం మరువలేనన్నారు. ఉపాధ్యాయుల బోధన పటిమ విద్యార్థులను ఆకర్షింప చేసే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు చేస్తున్న విద్యా బోధనలో ఉపాధ్యాయులు పట్టు సాధించాలని తెలిపారు. అనంతరం బడిబాట కోసం కృషి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే
# శాఖ పరమైన చర్యలు తప్పవు

**- నిరంతరం వాహన తనిఖీలు చేసి రోడ్డు ప్రమాద నివారణ కు కృషి చేయాలి.**
**- సైబర్ నేరాల పై ప్రజలకు నిరంతరం అవగాహనా కల్పించాలి. - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జూన్ 13 (ప్రజా స్వరం)** ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం కూల్చారం పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్ఐ గౌసోద్దీన్ ఆయనకు వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారులకు, సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా పౌరసరఫరాల
# అధికారిగా నిత్యానంద



**మెదక్ జూన్ 13 (ప్రజా స్వరం)** మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్?ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్? జిల్లా సివిల్? సప్లయి అధికారిగా పని చేసిన సురేష్? రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా... ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్?కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్? కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్? సప్లయి డీఎమ్? జగదీశ్? తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన
# ఎస్పీ డి.వి శ్రీనివాస రావు



**మెదక్ జూన్ 13 (ప్రజా స్వరం)** మెదక్ జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ ని నూతన జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు శుక్రవారం మెదక్ జిల్లా కోర్టు కార్యాలయం లో పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు.

## కలప అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్ దృష్టికి
# తీసుకెళ్లిన స్థానికులు

- అక్రమ కలపను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్న అటవీ శాఖ అధికారులు
- స్థానికులు దృష్టిసారించేంత వరకు పట్టించుకోని అధికారులు



**తూప్రాన్ / మనోహరాబాద్ (ప్రజాస్వరం) :** అక్రమ కలప రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్థానికులు అడ్డుకోవడం తో సమకాహారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలికి చేరుకొని కట్టే లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకొని అధికారులు అటవీ శాఖ స్టేషన్ కు తరలించారు. సమీప మండలం నుంచి మనోహరాబాద్ మండలం రైల్వే స్టేషన్ సమీపం మీదుగా కలప అక్రమంగా ప్రతీ రోజూ రవాణా జోరుగా జరుగుతుందని స్థానికులు రెండు రోజుల క్రితం మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాహులా రాజ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో పాటు మళ్లి అక్రమ రవాణా జరగొద్దని హెచ్చరించారు. దీంతో కలప లోడ్ తో ఓ వాహనం వస్తుందని సమాచారం రావడంతో స్థానికులు , అటవీ శాఖ అధికారులు , సిబ్బంది కలిసి కలప లోడ్ తో వున్నా ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించిన రెండు రోజుల్లోనే అలర్ట్ అయిన ఫారెస్ట్ అధికారులు గట్టి చర్యలు తీసుకుంటారా లేక చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారా అనేది ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకు ఏపుగా పెరిగిన చెట్లను హరితహారం లో భాగంగా నాటిన మొక్కలను సైతం కొందరు కలప అక్రమ వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగాచెట్లను నరుకుతూ వ్యాపారం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకపోవడంపై స్థానిక ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారుల్లో మార్పు వచ్చి అక్రమ వ్యాపారాన్ని అడ్డుకుంటారా లేక అదే ధోరణిలో కొనసాగుతరో నేనే అనుమానాల్లో ప్రజలు ఉన్నారు. పట్టుకున్న వాహనంకు సంబంధించిన వివరాలు సంబంధిత శాఖ అధికారుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాక పోవడంపై కుడా ఇంకా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కలప అక్రమ రవాణాపై స్థానికులు దృష్టిసారించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేంత వరకు కుడా ఆ శాఖ అధికారులు సిబ్బంది పట్టించుకోక పోవడంపై ప్రజల నుంచి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## మానవత్వాన్ని చాటుకున్న
# జిల్లా ఎస్పీ

**మెదక్ జూన్ 13 (ప్రజా స్వరం) :** మెదక్ జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం కొల్చారం పోలీస్ స్టేషన్ పర్యటన ముగించుకొని వస్తున్న క్రమంలో ఆయన కు మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చూసి తన వాహన్ని ఆపారు. ఆక్సిడెంట్లు లో తీవ్ర గాయాలు అయిన వ్యక్తిని తన వెంట ఉన్న సిబ్బందిని పోలీస్ వాహనంలో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించాలని తెలియజేశారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు అదేశించారు.ు

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సీజ్

**సంగారెడ్డి (ప్రజా స్వరం) :** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో గల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలను అధికారులు సీజ్ చేసారు. క్యాంపస్ లో అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణకు 245 మంది విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకున్నందున క్యాంపస్ ను ఎంఈవో నాగేశ్వర నాయక్ పరిశీలించారు. తరువాత డీఈవో ఆదేశాల మేరకు స్కూల్ ను సీజ్ చేసారు. ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ చైతన్య కాలేజీ లో అనధికారికంగా పాఠశాలను నడుపుతునందుకు సీజ్ చెయ్యడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్స్ నిర్వహిస్తునారన్న సమాచారంతో డీఈఓ ఆదేశాల మేరకు పాఠశాలను సీజ్ చెయ్యడం జరిగింది అన్నారు.



# నెత్తురోడిన జాతీయ రహదారి..

**- రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి**

**- ఆరుగురికి తీవ్ర గాయాలు**

**ఆళ్లగడ్డ** నల్లగట్ల గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువతి మృతి చెందగా, 6 మంది తీవ్రంగా గాయపడ్డారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన టీ10ఇచి3385 నెంబర్ గల కారు కడప వైపు వెళ్తున్న క్రమంలో మూడు బైకులను వెనుక వైపు నుండి ఢీకొనడంతో ఈ ప్రమాదంలో నందిని ( 18) అనే యువతి మృతి చెందగా, మరో ఆరు మంది వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వ్యక్తులందరూ బైకులపై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకునే చిరు వ్యాపారులు. పొట్టకూటి కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# మహిళ సంక్షేమమే శుక్రవారం సభ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం జరుగుతుంది



వనపర్తి వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని, జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులు కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025 వ తారీఖు వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దొంగలు దొంగలు కలిశారు

## దొంగ పిర్యాదులు చేశారు

- తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు
- నక్క రాజలింగును నిండా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు
- నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు
- చట్టాలు దోపిడీ దారులకు చుట్టాలు కాదు
- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ

**ధర్మపురి/బుగ్గారం :** ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధంగా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగాన్యాయ పోరాటం జరుగుతుందని వివరించారు. ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజలింగు చేకూరే సుమారు రూ.8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారులు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. నేడు కూడా అదే వ్యక్తి నక్క రాజలింగుకు భూమి రికార్డుల్లో నమోదు కాకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమే ఈ ఎత్తుగడలు, ఈ తప్పుడు పిర్యాదులు అని పేర్కొన్నారు. నక్క రాజలింగు ఒక్కడే కాకుండా అనేక మంది ఈ దోపిడీ దొంగల అరాచకాల వలన భూమిని రికార్డుల్లో కోల్పోయారని వారందరికీ న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. నిజంగా న్యాయం కోరుకునే వారు ఇలాంటి అసత్యపు ఆరోపణలతో తప్పుడు పిర్యాదులు చేయరని, అస్సలు విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు.త్వరలోనే ఈ దోపిడీ దారుల, దోపిడీ దొంగల నిజ స్వరూపం కూడా బయట పడబోతుందని, వీరివల్ల ఎంతమందికి, ఎంత నష్టం జరిగిందో... బుగ్గారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, పేదలకు, దలితులకు కూడా ఈ దోపిడీ దారుల వలన కలిగిన కష్టాలు, నష్టాలు, నిలిచి పోయిన అభివృద్ధి, వీరు అడ్డుకున్న లబ్ధి, అన్ని వివరాలతో తగిన ఆధారాలతో సహా బయట పెడుతామని చుక్క గంగారెడ్డి తెలిపారు. ప్రజలు అందరినీ, అన్నింటినీ ఎప్పటి కప్పుడు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలే ఈ దోపిడీ దొంగలకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతారని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

# సికింద్రాబాద్‌లో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి



**- తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్**

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. తార్నాక – ఇఫ్లూ కూడలి మధ్య స్మారక స్థూపం ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని బండి రమేష్ తెలిపారు. ఈ అంశం పై సంబంధిత అధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకరణలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 08.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 05.00 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం 7.30 – 8.00 గం.ల మధ్య శ్రీవారిని వాహన మండపంలోకి వేంచేపు చేశారు. తదుపరి ఉ. 8.00 – 9.00 గం.ల మధ్య సూర్య ప్రభ వాహనంపై స్వామి వారు వివరించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ జరుగనుంది.శుక్రవారం రాత్రి 07.00 గం.లకు చంద్రప్రభ ప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు. జూన్ 14న శనివారం ఉదయం 09.00 గం.లకు రథోత్సవం జరుగుతుంది.వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ గాలింపు

**- ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు**

**కడప** కడప జిల్లా పాలకొండలు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో 34 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ జె. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె. అల్లిబాషా టీమ్ గురువారం కడప జిల్లా ఫారెస్ట్ రేంజి అన్నా సముద్రం ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం మామిళ్లపల్లి బీట్ పరిధిలోని పాలకొండలు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించడంతో వారు పారిపోడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు.

వారి నుంచి 34ఎర్రచందనం దుంగలు, వారు ఉపయోగిస్తున్న రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కడప, అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. దుంగలు సహా పట్టుకున్న స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలు విలువ రూ. 40లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా?

**- వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి - డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్**

**- జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం - పాత చట్టాలను సవరించాలి**

హైదరాబాద్: తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధివిధానాలను వెంటనే ప్రకటించి , అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్ , ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు.ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారు దేశహితం కోసమే పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నా సామాజిక అంశాల్లో జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వారిలో ఐక్యత లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో వెనకబడి జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని, దేశమంతా ఇదే స్థితి ఉందన్నారు. వారి పక్షాన పోరాడేందుకే వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఆవిష్కరించిందన్నారు. ప్రస్తుతందేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని



చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు.జాతీయ విద్యావిధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999